తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
07, జూన్, 2026





# నిజాపూర్‌లో చెరువు మోరం
## కాజేస్తున్న అక్రమార్కులు

- గ్రామ సర్పంచ్ అండదండలతో దందా
- దానం దక్కల చెరువు మనుగడపై గ్రామస్తుల ఆందోళన
- గ్రామప్రజల ఆరోపణలు

**సదాశివపేట జూన్ 6 (జనంసాక్షి):** సదాశివపేట మండల పరిధిలోని నిజాపూర్ గ్రామంలో చెరువు మోరం అక్రమ రవాణా జరుగుతోందన్న ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. గ్రామ పరిధిలో ఉన్న దానం దక్కల చెరువు నుండి భారీ స్థాయిలో మోరాన్ని తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం గ్రామ సర్పంచ్ అండదండలతోనే సాగుతోందని స్థానికులు బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు.

గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు రాత్రి పగలు తేడా లేకుండా చెరువు ప్రాంతానికి వెళ్లి మోరాన్ని తవ్వి తరలిస్తున్నారని, దీనివల్ల చెరువు ఆకృతి దెబ్బతింటోందని గ్రామస్తులు చెబుతున్నారు. చెరువులో సహజ సిద్ధంగా ఉన్న మట్టిని అక్రమంగా తీసుకెళ్లడం వల్ల భవిష్యత్తులో చెరువు నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుతం వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో చెరువులు గ్రామాలకు కీలక వనరులుగా మారుతున్నాయి. ఇలాంటి సమయంలో చెరువులను కాపాడాల్సిన బాధ్యత ఉన్నవారే అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు రావడం గ్రామస్థుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. చెరువు కింద ఉన్న వ్యవసాయ భూములకు నీటి అవసరాలు తీర్చడంలో దానం దక్కల చెరువు ముఖ్య పాత్ర పోషిస్తోందని రైతులు పేర్కొంటున్నారు.

గ్రామస్తుల వివరాల ప్రకారం, గత కొద్ది రోజులుగా ట్రాక్టర్ల రాకపోకలు పెరిగాయని, అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు కనిపించలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు గ్రామ పెద్దలు ఈ వ్యవహారంపై రెవెన్యూ, పంచాయతీ, మైనింగ్ శాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

"ఇలా మోరం తరలిస్తే మరో కొద్ది కాలంలో చెరువు ఆనవాళ్లు కూడా కనిపించవు. గ్రామ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వెంటనే అక్రమ రవాణాను నిలిపివేయాలి" అని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. చెరువుల పరిరక్షణలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఇలాంటి అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువులో జరుగుతున్న తవ్వకాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# జిల్లా ఆర్థిక వృద్ధి రేటులో దూసుకుపోతున్న మెదక్ జిల్లా

- గడిచిన ఆర్థిక సంవత్సరం లో 5607.28 కోట్ల రుణాల పంపిణి
- లక్ష్య సాధనలో 85.05 శాతం పూర్తి
- రైతులకు, మహిళా సంఘాలకు పెద్దపిట
- పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్




**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, జూన్ 6 (జనంసాక్షి):** జిల్లా ఆర్థిక వృద్ధిరేటులో మెదక్ జిల్లా దూసుకుపోతుందని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా స్థాయి జిల్లా స్థాయి బ్యాంకర్ల సమీక్ష సమావేశం లో కన్వీనర్ ఎల్ డి ఎం బాపూజీ వివిధ బ్యాంకర్ల తో సమావేశం నిర్వహించారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో 5607.28 కోట్ల రూపాయల రుణాలు పంపిణీ చేసినట్లు లక్ష్య సాధన లో 85.05 శాతం పూర్తి చేసినట్లు జిల్లా ఆర్థిక వృద్ధి రేటులో మెదక్ జిల్లా దూసుకుపోతుందని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు అందడంలో బ్యాంకులు పాత్ర అత్యంత కీలకం అని గత ఏడాది నిర్దేశించిన లక్ష్యంలో 85.05 శాతం పూర్తి చేయడం బ్యాంకర్ల పనితీరును అర్థం పడుతుంది అని వ్యవసాయం స్వయం సహాయక సంఘాలు సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల రంగాల కు ప్రాధాన్యత నేస్తూ పంపిణీ చేసిన ఈ రుణాలు జిల్లాలో ఆర్థిక స్వాలంబనకు దోహదపడుతున్నాయి అని అన్నారు. గత ఆర్థిక సంవత్సరం లాగానే ఈ ఆర్థిక సంవత్సరం కూడా బ్యాంకర్లు మరియు జిల్లా అధికారులు సమన్వయం తో పనిచేసి 100% రుణ లక్ష్యాలను సాధించాలని ఆయన సూచిం చారు. రైతులు తమ పంట రుణాలను సకాలం లో రెన్యువల్ చేసుకొనేలా వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి బ్యాంకర్లు ప్రత్యేక అవ గాహన సదస్సులు నిర్వహించారు నిర్వహించా లని ఆదేశించారు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖల ద్వారా అందించే రుణాల దరఖాస్తులను పెండింగ్లో పెట్టకుండా త్వరగా పరిష్కరించాలని సూచించారు యువతకు ఉపాధి కల్పించే పీఎం ఈజిపి పీఎం విశ్వకర్మ వంటి పథకాలపై బ్యాంకర్లు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

రికవరీపై శ్రద్ధ వహించాలి రుణాలు ఇవ్వడమే కాకుండా ఇచ్చిన రుణాలు సకాలంలో తిరిగి వసూలు అయ్యేలా చూడాలని అధికారులకు ఆయన ఆదేశించారు స్వయం సహాయక సంఘాల సభ్యులు రుణాలను వ్యాపారుల అభివృద్ధికి వాడుకోవాలని సకాలంలో చెల్లించి బ్యాంకు స్తంబంధాలు కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. బ్యాంకింగ్ రంగంలో పెరుగుతున్న మోసాల దృశ్య వినియోగదారులకు భద్రత కల్పించేందుకు కేవైసీ సురక్షిత బ్యాంకింగ్ కు మీ తొలి అడుగు పేరుతో జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు పాత ఖాతాలో పేరుకుపోయిన లేదా క్లైమ్ చేయని డిపాజిట్ల వివరాలను తెలుసుకోవడానికి గూగుల్ ఉద్గం పోటోలను ఉపయోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ ఖాతాదారుల ఆధార్ పాన్ కార్డులతో తమ ఖాతాలను అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్బిఐ ప్రతినిధి శ్రీనివాస్ ,ఎల్ డి ఎం బాపూజీ నాబార్డ్ డీడీఎం కృష్ణ చైతన్య వివిధ బ్యాంకులో ఏజీఎంలు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పండ్ల మార్కెట్ ప్రారంభోత్సవానికి తరలిన రైతులు



**నారాయణపేట జూన్6 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి చేతుల మీదుగా అంతర్జాతీయ సమీకృత ,పండ్ల మార్కెట్ రంగారెడ్డి జిల్లా" కోయిడ" లో ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంగా నారాయణపేట నుండి రైతులు తరలి వెళ్లారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సదాశివారెడ్డి ఆధ్వర్యంలో 60మంది రైతులు కార్యక్రమానికి బయలుదేరారు. ఇందులో భాగంగా మార్కెట్ కార్యదర్శి భారతి, మార్కెట్ సూపర్డెంట్ లక్ష్మణ్, భారతీయ కిసాన్ సంగ్ నాయకులు వెంకోబ, కమిటీ సభ్యులు,రైతులు మార్కెట్ డైరెక్టర్లు ,సిబ్బంది దడవైలు పాల్గొనగా నారాయణపేట జిల్లా నుండి వెంకోబా,అనంత్ రెడ్డి, శరణయ్య స్వామి,శాస మూల బాలప్ప, ఆకుల వెంకటప్ప ,ప్రభు మీ స్కిన్ గొడుగు లక్ష్మీనారాయణ, జాజాపురం లక్ష్మీకాంత్ తింగనోళ్ల బుగ్గప్ప, ఓబులాపురం మైపాల్ రెడ్డి, పగిడిమారి నరసింహారెడ్డి, శాసనపల్లి ఘన్ప శ్రీనివాస్, బాపనపల్లి రాము ,షేర్నపల్ల కూర రాములు, వీరప్ప, వెంకటప్ప , దామరిగిద్ద సుభాష్ కురువ బాలప్ప మల్లేష్ గౌడ్ రైతులు ఉన్నారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయాన్ని పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో జూన్6 (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట నిరుపయోగంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ దుకాణ సముదాయాన్ని శనివారం జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక పరిశీలించారు. మార్కెట్ సముదాయం లోపలి ఓపెన్ షెడ్లను తిరిగి చూశారు. సముదాయ వ్యయం, నిర్మాణం, ప్రారంభం తర్వాత ఎన్ని నెలల పాటు వినియోగంలో ఉంది? ప్రస్తుత పరిస్థితి గురించి పుర కమిషనర్ శంకర్ ను అడిగి తెలుసుకున్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం



**మల్దకల్ జూన్ 6 (జనంసాక్షి):** ఆదిశిలా క్షేత్రం మల్లకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు ఆలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి, దేవాలయ సిబ్బంది ఆధ్వర్యంలో భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన సత్రంలో దేవాలయం తరపున అన్న దానం చేశారు. శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న సిఐ... అలంపూర్ నియోజకవర్గంలో శాంతినగర్ సిఐ శంకర్ శ్రీ తిమ్మప్పస్వామి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శంకర్ కుఆలయ చైర్మన్ ప్రహ్లాద రావు,అర్చకులు రమేష్ చారి, రవిచారి స్వామి వారి శేష వస్త్రం చిత్రపటాన్ని బహుకరించి ఆశీస్సులు అందజేశారు. ఈయన వెంట ఏఎస్ఐ ఈశ్వరయ్య తదితరులు ఉన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ టూరిజం రాష్ట్ర చైర్మన్‌గా జయరామయ్య



**పెబ్బేరు జూన్ 6 (జనంసాక్షి):** ఆర్యవైశ్య మహాసభ టూరిజం రాష్ట్ర చైర్మన్‌గా వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణానికి చెందిన పుప్పాల జయరామయ్య ఏకగ్రీవంగా ఎన్నకయ్యారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ చేతులమీదుగా జయరామయ్య నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పుప్పాల జయరామయ్య దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. పెబ్బేర వాసికి రాష్ట్రస్థాయిలో అత్యున్నత పదవి రావడంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవరశెట్టి మహేష్, ఆలయ కమిటీ, యువజన, మహిళా సంఘం సభ్యులు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# కల్లాల్లో ధాన్యం... రోడ్లపై రైతాంగం... అన్నదాత ఆగమాగం...

- వరి పంట పండించడమే పాపమా దేవుడా...
- లారీలు రాకపోవడంతోనే తమ వడ్లు వెళ్లడం లేదని రోడ్లపై ధర్నాలు
- అధికారుల నిర్లక్ష్యంతోనే....
- కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల కన్నీటి పర్యంతం....
- చిన్నగనాపూర్ గ్రామ ప్రజలు లారీల కోసం ధర్నా...



**కొల్చారం, జూన్ 6, (జనంసాక్షి):** రైతులు ఆరుగాలం కష్టపడి చమట నీరు గారిపోతుంటే రైతాంగము కన్నీటి పర్యంతం చెందుతుంది. అధికారుల అలసత్వంపై ఆగ్రహించిన రైతులు రోడ్ ఎక్కవలసిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. పంటలు పండించడమే పాపమా దేవుడా... కొల్చారం మండలంలోని చిన్నగనాపూర్ ప్రాథమిక సొసైటీ ముందు మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారిపై గ్రామ రైతులు లారీల కోసం శనివారం ఉదయం ధర్నా చేశారు. ఓవైపు వర్షాలు మరోవైపు లారీల కొరత ఇదేం గోస అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తాము వరి పంట పండించడమే పాపమా దేవుడా అంటూ వారి బాధను వెల్లబోసుకున్నారు. వరి పంటను కోసి రెండు నెలలు అవుతున్నప్పటికీ కూడా ఇప్పటివరకు ధాన్యము కొనుగోలు వద్ద, లారీలు లేక తూకం వేయడం లేదని తూకం వేసిన మూడువేల బస్తాలు ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లారీలు రాక ఒక తిప్పలు సాయంత్రం అయితే చాలు గుండె పగిలేలా బాధపడుతున్నామంటూ రైతులు తెలిపారు. ధర్నా చేసిన విషయము తెలుసుకున్న కొల్చారం ఎస్సై చిన్న ఘనాపూర్ గ్రామానికి చేరుకుని రైతులను శాంతించే ప్రయత్నం చేయగా రైతులు మాత్రం ఏ మాత్రం తగ్గకుండా రోడ్డుపైనే కూర్చున్నారు. వెంటనే ఎస్సై కొల్చారం తహసిల్దార్ తో మాట్లాడుతానని మీ సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని అలాగే అన్లోడింగ్ అయ్యేలా లారీలు వచ్చేలా చూస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మంద నాగయ్య, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బొబ్బిలి సందీప్ కుమార్, డైరెక్టర్ సోమ నర్సింలు, మాజీ వార్డు మెంబర్ కమ్మరి మల్లేశం, వడ్ల ఉదయ్ కిరణ్ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బర్డ్ వాక్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ జూన్ 6(జనంసాక్షి):** మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండలం పోచారంలోని డిబిసిలో నిర్వహించబడే బర్డ్ వాక్‌లో డీఎఫ్ఓ జోజి ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బందితో చేపట్టిన ఈ కార్యక్రమంలో మెదక్ డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, తో కలిసి అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జెండాతో ప్రారంభించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్, డీఎఫ్ఓ జో.జి పోచారంలోని డిబిసిలో నాలుగు కిలోమీటర్ల బర్డ్‌వాక్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అటవీ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా బర్డ్ వాక్ నిర్వహించడం జరిగిందన్నారు పోచారం ల్యాండ్‌స్కేప్ యొక్క గొప్ప పక్షి వైవిధ్యం, సహజ వారసత్వం పట్ల ప్రశంసను ప్రోత్సహించడానికి, బర్డ్ వాక్ నిర్వహించామన్నారు. పోచారం జలాశయం, అభయారణ్యం చుట్టూ ఉన్న పోచారం ప్రాంతం, వలస నీటి పక్షులు, కొంగలు, ఐబిస్‌లు, బాతులు అనేక అటవీ ప్రాంతాలతో సహా విభిన్న పక్షి జీవనానికి ప్రసిద్ధి చెందిందన్నారు. ఇది ఒక ముఖ్యమైన పక్షి వీక్షణ గమ్యస్థానంగా నిలుస్తుందనీ ప్రకృతి ప్రేమికులు, విద్యార్థులు, అధికారులు పాల్గొని వివిధ రకాల పక్షులను విక్షించాలని , పక్షుల జీవన విధానం, వలస పక్షుల ప్రాముఖ్యత, పర్యావరణ సమతుల్యతలో వాటి పాత్ర గురించి, పక్షుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా చెట్లు నాటడం, నీటి వనరులను కాపాడడం, పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడం అవసరం అన్నారు. ప్రకృతిని దగ్గరగా ఆస్వాదిస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవడానికి బర్డ్‌వాక్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓలు బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్
- వేచరేణి,వీరన్నపేట,చేర్యాలలో కరపత్రాలు ఆవిష్కరణ



**చేర్యాల, జూన్ 06 (జనంసాక్షి):**
ఈనెల 17న సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శక్తి గార్డెన్‌లో జరిగే ఏఐటీయూసీ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ పిలుపునిచ్చారు. శనివారం వేచరేణి, వీరన్నపేట,చేర్యాల గ్రామాలలో కార్మికులతో కలిసి మహాసభల కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మికులు దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం కార్మిక హక్కులను కాలరాయడమేనని అన్నారు. వీటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 8 నుండి 10 గంటలకు పెంచడం దారుణమని ఇది కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నమని ధ్వజమెత్తారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య కార్మికుడి సంక్షేమాన్ని విస్మరించాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు మెరుగైన వేతనాలు,పని భద్రత, మరియు సామాజిక రక్షణ కల్పించడంతో పాటు హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,55 సంవత్సరాలు కలిగిన హమాలీ కార్మికులకు పింఛన్ రూ.8 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై ఈ మహాసభలో తీర్మానం చేస్తామన్నారు. అన్ని రంగాలలో పని చేస్తున్న చేర్యాల ప్రాంత కార్మిక వర్గం హాజరై సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బీఓసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె అశోక్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి తవుసుపల్లి భిక్షపతి, మండల నాయకులు నంగి కనకయ్య, కర్రె ఆంజనేయులు, నంగి సత్తయ్య, శిగుళ్ల నరేష్, మీస అంజయ్య, ఎగుర్ల ఎల్లయ్య, దండెబోయిన వెంకటేష్, పొన్నబోయిన మహేందర్, కర్రె స్వామి,ఎగుర్ల నరేష్, పొన్నబోయిన కనకయ్య, బస్వరాజు నాగరాజు, బట్టల ఐలయ్య, పబ్బల్ల నరేష్, శిగుళ్ల శ్రీశైలం, పొన్నబోయిన శ్రీనివాస్, బింగి లింగం, బస్వరాజు బాలనర్సు, దండెబోయిన కనకయ్య పాల్గొన్నారు.

# ఈ నెల 20వ తేదిన లోక్ అదాలత్

- జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి
- న్యాయమూర్తి ఎం.హేమలత




**నర్సాపూర్ జూన్ 6 (జనంసాక్షి):**
నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో, శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించి పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా న్యాయమూర్తి ఎం. హేమలత మాట్లాడుతూ, ఈ నెల 20వ తేదీన నర్సాపూర్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజీ చేయదగిన కేసుల్లో కక్షిదారులు పరస్పర అవగాహనతో రాజీ కుదుర్చుకునేందుకు అవసరమైన చర్యలపై సంబంధిత పోలీస్ అధికారులతో చర్చించినట్లు పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో నర్సాపూర్ కోర్టు పరిధిలో ఉన్న రాజీ చేయదగిన కేసుల్లో ఇరువర్గాలు పరస్పర సహకారంతో సమస్యలను పరిష్కరించుకొని ప్రేమ, అనురాగాలతో కలిసిమెలిసి జీవించాలని ఆమె సూచించారు. లోక్ అదాలత్ ద్వారా వెలువడే తీర్పు అంతిమ తీర్పుగా పరిగణించబడుతుందని తెలిపారు.అలాగే, లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా పోలీస్ అధికారులు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎస్ఐ ఏ. రంజిత్ రెడ్డి, కౌడిపల్లి ఎస్ఐ అమరేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎక్సైజ్ ఎస్ఐ అరుణ, చిలప్‌చేడ్ హెడ్ కానిస్టేబుల్ ఎలియాస్ రెడ్డి, న్యాయవాది బి. స్వరూప రాణి, కోర్టు కానిస్టేబుళ్లు, లీగల్ సర్వీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నృసింహా స్వామి దేవస్థానం ఈఓగా సారా శ్రీనివాస్



**శివ్వంపేట, జూన్ 6 (జనంసాక్షి):** శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామ శివారులోనీ దట్టమైన అటవీ ప్రాంతంలో కొలువైన శ్రీ సికింద్లాపూర్ లక్ష్మీ నృసింహా స్వామి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారిగా శనివారం సారా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇదువరకు ఈవోగా విధులు నిర్వహించిన యూ.శశిధర్ హైదరాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా కొత్త ఈవో సారా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, నిర్వహణలో ఎటువంటి లోపాలు రాకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ సహాయకులు ఎస్. నరసింహారెడ్డి, రామక్రిష్ణ ఆలయ అర్చకులు విద్యాకర్ చారి ఉన్నారు.

# ఘనంగా మాజీ మార్కెట్ చైర్మన్ జన్మదిన వేడుకలు



**మక్తల్, జూన్ 06 (జనంసాక్షి):** మక్తల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పి నరసింహగౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం మహబూబ్ నగర్ పట్టణంలోని మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ నివాసంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని మాజీ మంత్రి డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ లక్ష్మారెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యుడు మన్యం శ్రీనివాసరెడ్డి, షాద్‌నగర్ మాజీ శాసనసభ్యులు అంజయ్య యాదవ్, దేవరకద్ర మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు వారిని శాలువాతో సన్మానించి స్వీట్స్ తినపెట్టి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని ఆశీర్వదించారు. భవిష్యత్తులో ప్రజా జీవితంలో ప్రజల మనల్ని పొందడం కోసం ప్రజా సమస్యల పైన రాజులేని పోరాటం చేయాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని రాజకీయంగా ఎదగాలని వారు మరోసారి మనసారా ఆశీర్వాదం ఇచ్చారు.

# భోలేనాథ్ జ్యోతిర్లింగాన్ని దర్శించుకున్న నాగురావు నామాజీ



**నారాయణపేట, జూన్ 06 (జనంసాక్షి):** జూన్ 6: మహారాష్ట్రలోని ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన బోలెనాథ్ జ్యోతిర్లింగాన్ని శనివారం బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ దర్శించుకున్నారు.తన జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి లోక కల్యాణాన్ని ఆకాంక్షించారు.తన జన్మదినాన్ని ఆలయంలో పూజలు నిర్వహించి సాదాసీదాగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాగురావు నామాజీకి పలువురు నాయకులు, ఆత్మీయులు,అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలి

**- అదనపు కలెక్టర్ నగేష్**



**నర్సాపూర్, జూన్6 (జనంసాక్షి):** ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీలోని షుగర్ ఫ్యాక్టరీలో శనివారం ధాన్యం అన్లోడింగ్‌ను ఆర్డీవో తహసిల్దార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు, ధాన్యం దిగుమతిలో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఇన్‌చార్జ్‌లను ఆదేశించారు. ముఖ్యంగా వాహనాల నుండి ధాన్యం దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

అదేవిధంగా ట్యాబ్ ఎంట్రీలను వెంటనే పూర్తి చేయాలని, ఎటువంటి ఆలస్యం లేకుండా డేటా నమోదు ప్రక్రియను వేగంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, ఎమ్మార్వో, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల భవిష్యత్తు పాటుపడాలి : జిల్లా ఎస్పీ

**పాపన్నపేట, జూన్ 6 (జనంసాక్షి):** బాలల భవిష్యత్తుకు ప్రజాప్రతినిధులు, అధికారులు పాటుపడాలని మెదక్ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు. శనివారం పాపన్నపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పోలీస్ శాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్,మై ఛాయిస్ ఫౌండేషన్, యంగిస్థాన్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో బాలపంచాయతీ (చిల్డ్రన్ పార్లమెంట్) కార్యక్రమం నిర్వహించారు. పాపన్నపేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని విద్య,బాల్య వివాహాలు, బాల్య కార్మిక వ్యవస్థ నిర్మూలన, పారిశుద్ధ్యం, త్రాగునీరు బాలలరక్షణ అంశాలపై అధికారులతో చర్చించారు. నేటి బాలలే



రేపటి నాయకులని, విద్యార్థులు ప్రశ్నించే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని ఎస్పీ, అదనపు కలెక్టర్ అన్నారు. విద్యార్థులు అత్యవసర సమయాల్లో 100 నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ప్రసన్న కుమార్, తహశీల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీఓ విష్ణువర్ధన్, సీఐలు జార్జి, రాజశేఖర్, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, ఎంఈవో ప్రతాప రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, డీసీపిఓ నాగరాజు, యంగిస్తాన్ ఫౌండేషన్ ప్రతినిధి వృత్తిక, సర్పంచ్ పావని నరేందర్ గౌడ్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నలు, జవాబులు లేకుండా జరిగిన గ్రామసభ...

**- గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో..**

**- గ్రామ ప్రజలు రాలేకపోయారు లోపం ఎక్కడ?**

**కొల్చారం, జూన్ 6, (జనంసాక్షి):**
గ్రామాల్లో జరుగుతున్న గ్రామసభలు నిజంగా ప్రజల సమస్యలు పరిష్కరించే వేదికల మారుతున్నాయా...? లేక కేవలం అధికారిక కార్యక్రమాలుగా ముగిసిపోతున్నాయా? ఇప్పుడు ఈ ప్రశ్న కొల్చారం మండలంలోని చిన్నఘనపూర్ గ్రామంలో కనిపించింది.గ్రామ సభ స్థానిక సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభకు ప్రజల నుండి స్పందన లేకపోవడం దురదృష్టకరం. అధికారులు వచ్చిన సమస్యలు ఉన్నా కూడా ప్రశ్న అడిగే ప్రజలు లేకపోవడంతో అధికారుల ఏ సమస్యపై ఎవరికి తెలుపాలో అధికారులు ఎలాంటి సమాధానం లేకుండానే గ్రామసభను జరిపించారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించినప్పటికీ కూడా గ్రామ సభలకు ప్రజలు రాలేకపోవుచున్నారంటే లోపం ఎక్కడ....?




శనివారం చిన్న గణనాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభ వివిధ శాఖల అధికారులు పాలక మండలి సభ్యులు సర్పంచ్ ఉప సర్పంచ్ తో నిర్వహించారు. గ్రామసభ అంటే ప్రజలు ఎండలో నిలబడి వినే కార్యక్రమం కాదు. ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడం గ్రామ కార్యదర్శి బాధ్యత. టెంటు లేదా షామియానా ఏర్పాటు చేయాలి. గ్రామపంచాయతీ కార్యాలయం ముందు టెంటు లేదా షామియానా ఏర్పాటు కూడా చేయలేని పరిస్థితి గ్రామ పంచాయతీ కార్యదర్శి పనితీరుకు నిదర్శనమని గ్రామ ప్రజలు అంటున్నారు.

## పోచమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్, జూన్ 6 (జనంసాక్షి):** మెదక్ జిల్లా హవెలి ఘనపూర్, మండలం లింసాన్‌పల్లి తండాలో శనివారం జరిగిన పోచమ్మ బోనాల ఉత్సవాల్లో గౌరవ మెదక్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావ్ గ్రామ దేవత పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ గారు మాట్లాడుతూ బోనాలు మన తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక. గ్రామ దేవతలను కొలిచే ఈ పండుగ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నాను. నియోజకవర్గ ప్రజలందరూ పాడిపంటలతో, సుభిక్షంగా ఉండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నాను అని అన్నారు. గ్రామస్థులతో కలిసి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేకి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హవెలి ఘనపూర్ మండల అధ్యక్షుడు కిరణ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షుడు పరుశురామ్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు కానుగు భూపతి రాజు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటపూర్ గ్రామంలో షీటీం అవగాహన కార్యక్రమం

**మెదక్, జూన్ 6 (జనంసాక్షి):** మహిళలు సైబర్ క్రైమ్ గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే పూర్తిగా సమాచారం ఇవద్దని రూరల్ ఎస్ఐ లింగం సూచించారు. మెదక్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో మహిళలు, బాలికల భద్రతపై అవగాహన కల్పించేందుకు షీ టీమ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రూరల్ ఎస్ఐ లింగం ముఖ్య అతిథిగా హాజరై మహిళల రక్షణ, సైబర్ నేరాల నివారణ, వేధింపులపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా వెంటనే షీ టీమ్ లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యాదరి గౌడ్ మాట్లాడుతూ మహిళల భద్రత కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామస్థులకు ఎంతో ఉప



యోగపడుతున్నాయని తెలిపారు. ఉపసర్పంచ్ స్వాతి శ్రీకాంత్ మహిళలు తమ హక్కులు తెలుసుకొని ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాల్గొని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ మహిళలు, యువతులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని షీ టీమ్ సేవలపై ఆసక్తిగా తెలుసుకున్నారు.

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డు సభలు

**- మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీరాజు యాదవ్**

**నర్సాపూర్ జూన్ 6 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 4 నుంచి 10 వరకు పురపాలక సంఘం నర్సాపూర్ పరిధిలోని అన్ని వార్డులలో దశలవారిగా వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందిదని తెలిపారు శనివారం 3, 10, 11,14 వార్డులలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీరాజు యాదవ్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ సాయికుమార్ ఆధ్వర్యంలో వార్డు సభలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపాల్ చైర్ పర్సన్ లక్ష్మీరాజు యాదవ్ మాట్లాడుతూ ప్రతిపేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. మున్సిపల్ పరిధిలోని



అన్ని వార్డులలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆఫ్రిన్, సరళ ఆంజనేయులు గౌడ్, నిరంజన్ దాస్, రాజు, వార్డు ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

**మల్దకల్ జూన్ 6(జనంసాక్షి):** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ నాయకులు సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు దేవాలయంలో అర్చనలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రాలను చిత్రపటాన్ని బహుకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులురాజీవ్ రెడ్డి, మాజీ చైర్మన్ బండారి భాస్కర్, నాయకులుపటేల్ ప్రభాకర్ రెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి,



తిమ్మారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రాజారెడ్డి, కొంకతి నరేందర, వెంకటన్న, నల్లారెడ్డి, రమేష్ రెడ్డి, పెద్ద వీరన్న, మధు, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం

**- ఎంపీడీవో ఈసం కృష్ణయ్య**

**వెల్దండ, జూన్ 06 (జనంసాక్షి):**
గ్రామాల అభివృద్ధికి సమిష్టి కృషి అవసరమని, సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో ఈసం కృష్ణయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని తిమ్మినోనిపల్లి, రాచూర్, కేస్లితాండా, మర్రిగుంటతాండా, చౌదర్పల్లి, రాఘాయపల్లి, పలుగుతండా, శంకర్ కొండతాండా గ్రామాల్లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యక్రమంలో గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఇంకా ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే పథకాలు గురించి తెలియజేస్తూ, గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలని, శాఖల వారీగా ఎల్లవేళలా అందుబాటులో ఉండి అన్ని సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేసామని గ్రామసభలో తెలియజేయడం జరిగింది.



## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి

**- సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్**



**మర్రిగూడ, జూన్ 6 (జనంసాక్షి):** మర్రిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్ తెలిపారు. ఈ శిబిరంలో నిపుణులైన కంటి వైద్యులు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తారని తెలిపారు. కంటి శుక్లాలు (క్యాటరాక్ట్) ఉన్నవారిని హైదరాబాద్‌కు తరలించి, ఉచితంగా శస్త్రచికిత్స చేయించి తిరిగి స్వగ్రామాలకు చేర్చే ఏర్పాట్లు కూడా చేసినట్లు వెల్లడించారు. 50 సంవత్సరాలు పైబడిన వారు, కంటి సమస్యలతో బాధపడుతున్న వారు తమ ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ వివరాలు మరియు ప్రస్తుతం వాడుతున్న మందులతో ఉదయం 9 గంటలకు శిబిరానికి హాజరుకావాలని కోరారు. మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.

## పంట మార్పిడి చేయండి లాభాలు పొందండి

**- వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్**

**- వాణిజ్య పంటలు వేస్తే రైతుకు ఎంతో మేలు**



**వీపనగండ్ల, జున్ 7 (జనంసాక్షి):** వీపనగండ్ల మండల శనివారం నాగర్ల బండ తండాలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో వ్యవసాయ అధికారులు పాల్గొని పంట మార్పిడి ఆవశ్యకతపై రైతులకు అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో డాకేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ పంట మార్పిడి ద్వారా రైతుకు అధిక దిగుబడులు వస్తాయని అన్నారు. వీపనగండ్ల మండలంలో వానాకాలంలో సుమారు 18 వేల ఎకరాల్లో వరిపంట సాగు జరుగుతుందని, అందులో కనీసం 2వేల ఎకరాల్లో పప్పు దినుసులు, ఇతర ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. ముఖ్యంగా మినుములు, పెసర్లు, కందులు, వేరుశనగ, కొర్రలు, సజ్జలు వంటి పంటలను పండించడం ద్వారా రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు.పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించారు. భూసారం పెరుగుతుందని పంట దిగుబడి మెరుగవుతుంది జీవవైవిధ్యం పెరుగుతుంది మృత్తిక క్షయం తగ్గుతుందినీటి వినియోగం తగ్గుతుంది చీడపీడలు, తెగుళ్ల ప్రభావం తగ్గి పంటను రక్షించుకోవచ్చు అని రైతులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాగర్ల బండ తండ సర్పంచ్ గోపి నాయక్,ఆర్ఐ కురుమూర్తి,పంచాయతీ కార్యదర్శి, ఏఈఓ నారియా నాయక్, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ బైక్‌లో పెట్రోల్ దొంగతనం

**- డాక్టర్ సుదీప్ ఫిర్యాదుతో కేసు నమోదు**

**రేవల్లి, జూన్ 06 (జనంసాక్షి):** ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ డాక్టర్ బైకులో పెట్రోల్ దొంగతనం చేసిన ఘటన రేవల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై రజిత తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి 10:30 నిమిషాల సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్టు సెక్యూరిటీగార్డ్‌గా విధులు నిర్వర్తిస్తున్న రేవల్లి గ్రామానికి చెందిన సిద్దు అనే వ్యక్తి సుదీప్ డాక్టర్ బైక్ లో నుండి పెట్రోల్ దొంగతనం చేస్తుండగా డాక్టర్ చూసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దీంతో సిద్దు తిరిగి డాక్టర్ నే బెదిరించాడు. ఇట్టి విషయంలో డాక్టర్ సుదీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రేవల్లి మండల ఎస్సై రజిత తెలిపారు.

## కొడుకుకు ఐదు రోజుల పండుగే చివరి ఆనందం..!

**- చింతచెట్టు పై నుంచి పడి గాయాలు..చికిత్స పొందుతూ తండ్రి మృతి..**



**మహమ్మదాబాద్,జూన్ 06 (జనంసాక్షి):** చిన్న వయసులోనే కుటుంబానికి అండగా నిలవాల్సిన ఓ యువకుడు అకాల మరణం చెందడంతో గాధిర్యాల్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మహమ్మదాబాద్ మండలంలోని గాధిర్యాల్ గ్రామానికి చెందిన టంకరి అంజలయ్య రెండేళ్ల క్రితం గ్రామానికే చెందిన యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు.పెళ్లి తర్వాత ఏడాది పాటు వారి సంసారం సాఫీగా సాగింది. ఇటీవల దంపతులకు కుమారుడు జన్మించాడు. కుమారుడి ఐదు రోజుల పండుగ నిర్వహించేందుకు చింతకాయలు తెచ్చేందుకు వెళ్లిన అంజలయ్య చింతచెట్టు ఎక్కి కాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు.ఈఘటనలో వెన్నెముకకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పేద కుటుంబానికి చెందిన అంజలయ్య, చికిత్స కోసం కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొంతకాలంగా చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో శనివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కొడుకు జన్మించిన ఆనందం ఎక్కువ కాలం నిలవకుండానే కుటుంబ పెద్దను కోల్పోవడంతో భార్య,చిన్నారి కుమారుడు,కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండే అంజలయ్య మృతి గ్రామస్తులను కలచివేసింది.ఆయన మృతితో గ్రామానికి తీరని లోటు ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**గద్వాల నడిగడ్డ, జూన్ 6 (జనంసాక్షి):** ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి సెన్సెస్, సాదా బైనామా, ఎస్ఐఆర్ అంశాలపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ జూన్ 25 నుంచి ప్రారంభమవతుందని ఈ లోగానే బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం పూర్తయ్యేలా రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడాలన్నారు. ఆయా పోలింగ్ స్టేషన్ల బూత్ లెవెల్ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించేలా పై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. అక్టోబర్ 1న ఫైనల్ ఓటర్ జాబితా ముద్రించి, ప్రకటించడం జరుగుతుందని, ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా సంబంధిత అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదేశించారు.

జనాభా గణన 2027లో భాగంగా మొదట ఇండ్ల గణన చేపట్టినందున ఏ ఒక్క ఇంటిని వదలకుండా నిర్దేశిత సమాచారాన్ని సేకరించాలన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి వివిధ భూ సమస్యలపై ప్రజలు పెద్ద ఎత్తున కలెక్టరేట్‌కు వస్తున్నారని, ఆయా మండలాల్లోనే సంబంధిత అధికారులు వారి సమస్యలను పరిష్కరించాల్సి ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాల పరిష్కారానికి మండలాల వారీగా సంబంధిత తహసిల్దార్లతో కలెక్టర్ మాట్లాడారు.




ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, సిపిఓ పాపయ్య, వివిధ మండలాల తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## నూతన కలెక్టరేట్ నిర్మాణ పనుల పరిశీలన

**నారాయణపేట, జిల్లా బ్యూరో జూన్6 (జనంసాక్షి):** జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద రూ.55 కోట్ల నిధులతో కొనసాగుతున్న నూతన కలెక్టరేట్ సమీకృత భవన సముదాయ నిర్మాణ పనులను శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక పరిశీలించారు. ఇప్పటి దాకా జరిగిన నిర్మాణ పనుల గురించి ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవన సముదాయ నిర్మాణ పనులతో పాటు బయట రోడ్లు, ఇతర పనులు మొదలు పెట్టీ పూర్తి చేయాలని ఆదేశించారు. భవన సముదాయంలో ఎలక్ట్రికల్, ప్లంబింగ్, బయట డ్రైనేజీ పనులు ఎంత వరకు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. సోమవారం నుంచి 100 కు పైగా మనుషులను పురమాయించి మిగిలిన పనులన్నింటినీ వేగంగా పూర్తి చేయాలన్నారు. కలెక్టరేట్ లోపల భాగంలో ఇంటీరియర్ డిజైన్స్, మీటింగ్ హాల్ పెయింటింగ్స్ సుందరంగా ఉండాలన్నారు. జిల్లా అధికారుల చాంబర్స్ కోసం గ్లాస్ మాడిఫికేషన్ పనులను జాగ్రత్తగా చేయాలన్నారు. భవన సముదాయ ఆవరణలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని, మళ్ళీ వర్షాకాలం ప్రారంభమైతే రోడ్లు వేయడం వీలు కాదన్నారు.



అలాగే బయట ఆవరణలో ప్లానిటేషన్, బ్యూటిఫికేషన్ ( సుందరీకరణ) పనుల కోసం ఆర్ అండ్ బీ ఉన్నతాధికారుల నుంచి హెచ్ ఎం డీ ఏ కు ప్రతిపాదనలు పంపించాలని, ఆయా పనులను వాళ్ళు చూసుకుంటారని కలెక్టర్ అధికారులకు సూచించారు. రివైజ్డ్ ప్రతిపాదనలు పంపించామనీ, నిధులు విడుదలలో జాప్యం ఉందదని, జూన్ నెలాఖరు వరకు పనులన్ని పూర్తి కావాలని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈ ఈ వెంకట రమణ, ఏ. ఈ, సిబ్బంది, కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

## ప్రత్యేక గ్రామసభల నేపథ్యంలో సోమవారం ప్రజావాణి రద్దు

**- సోమవారం ఒకరోజు విరామం.. జూన్ 15 నుంచి పునఃప్రారంభం**

**వనపర్తి, బ్యూరో జూన్6 (జనంసాక్షి):** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జూన్ 8న జిల్లాలోని గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక గ్రామసభల నిర్వహణ కారణంగా కలెక్టరేట్‌తో పాటు ఆర్డీవో కార్యాలయాల్లో కూడా ప్రజావాణి కార్యక్రమం ఉండదని స్పష్టం చేశారు. ఫిర్యాదులు, అర్జీలు సమర్పించేందుకు ప్రజలు ఎవరూ రావద్దని సూచించారు. ప్రజలు ఈ విషయాన్ని



గమనించి సహకరించాలని కోరిన కలెక్టర్, జూన్ 15వ తేదీ నుంచి ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు.

## పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం సర్పంచ్ మహ్మద్ అన్వీర్ పాషా

**వెల్దండ, జూన్ 06 (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాల పేదల ఆరోగ్యం కోసమే వెల్దండ మండల పరిధిలోని లింగారెడ్డి పల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు వివేక్ హాస్పిటల్ వారి సహకారంతో గ్రామ సర్పంచ్ మహ్మద్ అన్వీర్ పాషా డాక్టర్ పాండురంగం అధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించిన శిబిరంలో వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మహ్మద్ అన్వీర్ పాషా మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రజలు నిర్లక్ష్యం, అజాగ్రత్తగా వ్యవహరిస్తారని, వారికి అవగాహన



కల్పించేందుకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఉచిత వైద్యం అందించిన వివేక్ హాస్పిటల్ వారికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జోగు రాములమ్మ లింగమయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు శేఖర్ ప్రధాన కార్యదర్శి లాజర్ కార్యదర్శి దేవదానం హైదరాబాద్ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు జోగు రమేష్ గ్రామ కార్యదర్శి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎవ్వరి వారే యమునా తీరు..

# వ్యవహరించిన ప్రజాపాలన ప్రగతి నివేదిక బస్సుయాత్ర

**మల్దకల్ జూన్ 6 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి నివేదిక పేరుతో బస్సు యాత్రను ప్రారంభించారు.మండల కేంద్రంలో బస్సు యాత్ర ప్రారంభానికి ముందే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి తో పాటు మరి కొంత మంది నాయకులు దేవాలయంలో పూజలు చేసి అనంతరం బస్సు యాత్రను ప్రారంభించారు.అప్పటికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత వర్గం నేతలు రాలేదు. మల్దకల్ లోని బస్సు యాత్ర పూర్తి చేసుకుని గట్టు మండలానికి వెళ్లారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి తోపాటు మరికొంతమంది నాయకులు వచ్చి ప్రజా పాలన ప్రగతి నివేదిక ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ అయ్యేవిధంగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి వివరించారు. మొదట మధ్యాహ్నం మూడు గంటలకు మల్దకల్ మండల కేంద్రంలోని బస్సు యాత్ర ఉంటుందని సోషల్ మీడియాలో జిల్లా ఇన్చార్జ్ సరిత క్యాంప్ కార్యాలయం నుండి ప్రకటన వెలువడింది. కానీ ఆ ప్రకటనకు ముందే జిల్లా అధ్యక్షుడు వచ్చి బస్సు యాత్రను ప్రారంభించి గట్టుకు వెళ్లారు.కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరితమ్మ వర్గీలతో పాటు గట్టు బస్సు యాత్రలో పాల్గొన్నారు.మరో వర్గానికి చెందిన నేతలు బస్సు గట్టు బస్సు యాత్రలో పాల్గొనలేదు.ఈ బస్సుయాత్ర లో మాజీ డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి,పటేల్ ప్రభాకర్ రెడ్డి, రాజారెడ్డి, తిమ్మారెడ్డి, వెంకటన్న, వీరన్న, నల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలి




**గుండుమాల్ జూన్ 6 (జనంసాక్షి):** గుండుమాల్ మండలంలోని గుండు మాల్ గ్రామం అభివృద్ధి చెందాలంటే రాజకీయాలకతీతంగా అందరూ సహ కరిస్తేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవు తుందని స్పెషల్ ఆఫీసర్ ఎం.ఆర్.ఓ భాస్కర్ స్వామి, గ్రామ సర్పంచ్ గొల్ల శ్రీశైల నర్సిములు అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ఈరోజు గుండుమాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించి రాబోయే వర్షాకాలంలో అధికారులు పూర్తి స్థాయిలో పారిశుధ్యం, మురికి కాలువల పూడికతీత, పొదల తొలగింపు మరియు వీధి దీపాల నిర్వహణ, తాగునీటి నిర్వహణ. జల సంరక్షణ – మన సంరక్షణ అవగాహన,మొక్కల పెంపకం, రైతు నమోదు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అంశాల పైన సూచనలు చేశారు. ఈ గ్రామ సభ సమావేశంలో ఉప సర్పంచ్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సాయి ప్రకాష్ రెడ్డి, వ్యవసాయ అధికారి హర్షవర్ధన్ మరియు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొని తమ గ్రామంలోని సమస్యలను గ్రామ సభలో తెలియజేయటం జరిగింది..ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని పాలక మండలి హామీ ఇవ్వటం జరిగింది.

## ఆఫీసులోనే నిద్రపోతున్న ఉద్యోగి.. ప్రజల ఇబ్బందులు

**- స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంఘటన**

**- కార్యాలయ వేళల్లో సీట్లోనే నిద్రపోయిన ప్రభుత్వ సిబ్బంది**

**- ప్రజల ఆగ్రహం**



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 6 (జనంసాక్షి):** రిజిస్ట్రేషన్ పనుల కోసం గంటల తరబడి వేచి ఉన్న బాధితులుపూర్తి వివరాలు ప్రభుత్వాలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ?అదనపు పని వేళలు మరియు నిబంధనలు మారుస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో కొందరు ఉద్యోగుల నిర్లక్ష్యం మాత్రం మారడం లేదు.దూర ప్రాంతాల నుండి రిజిస్ట్రేషన్ స్లాట్లు బుక్ చేసుకుని, ఉదయాన్నే కార్యాలయానికి వచ్చిన ప్రజలు పడిగాపులు కాస్తుండగా, సంబంధిత విభాగంలోని ఒక ఉద్యోగి తన సీట్లోనే నిశ్చింతగా నిద్రపోతూ కనిపించారు. దస్తావేజుల పరిశీలన, సంతకాల కోసం వచ్చిన ప్రజలు సదరు ఉద్యోగిని లేపడానికి ప్రయత్నించినప్పటికీ, ఆయన నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి మళ్లీ నిద్రలోకి జారుకున్నట్లు అక్కడి వారు ఆరోపించారు. ఆయన పక్కన ఉన్న టేబుల్ పైననే దస్తావేజులు కనిపిస్తున్న దృశ్యాలు కూడా ఉన్నాయి.సోషల్ మీడియాలో వైరల్ అయింది. సిబ్బంది నిర్లక్ష్యాన్ని చూసి విసిగిపోయిన కొందరు బాధితులు, సదరు ఉద్యోగి నిద్రపోతున్న దృశ్యాలను తమ మొబైల్ ఫోన్లలో చిత్రీకరించారు. ఈ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. “మనం కట్టే పన్నుల డబ్బుతో జీతాలు తీసుకుంటూ, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు” అంటూ నెటిజన్లు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఉన్నతాధికారుల స్పందనఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించారు. కార్యాలయ వేళల్లో ఇలాంటి నిర్లక్ష్య ధోరణిని సహించేది లేదని స్పష్టం చేశారు. వీడియో ఆధారంగా సదరు ఉద్యోగిపై విచారణ జరిపి, శాఖాపరమైన కఠిన చర్యలు లేదా సస్పెన్షన్ వేటు వేసేందుకు నివేదిక సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా నేషనల్ వైడ్ అగ్రిక్రెడిట్ క్యాంపులు

**- తక్షణమే వ్యవసాయ రుణాలు మంజూరు**

**- హైదరాబాద్ రీజినల్ హెడ్ గజేంద్ర సింగ్ చౌహాన్**




**ఇటిక్యాల, జూన్ 06 (జనంసాక్షి):** రైతులకు సులభంగా పెట్టుబడి సాయం అందించి భారతదేశ గ్రామీణ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చి ఒక విప్లవాత్మక మార్పు తీసుకురావడానికి ఉద్దేశించిన కార్యక్రమమే నేషనల్ వైడ్ మెగా అగ్రికల్చరల్ క్రెడిట్ అవుట్ రిచ్ అని హైదరాబాద్ రీజనల్ హెడ్ గజేంద్ర సింగ్ చౌహాన్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల కేంద్రంలో శనివారం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రైతులకు,ఖాతాదారులకు రుణ సదుపాయాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు బ్యాంకుల చుట్టూ తిరిగి రుణాలు పొందడం ఒక పెద్ద సమస్యగా మారిందని ఈ ఇబ్బందిని తొలగించడానికి బ్యాంకే నేరుగా రైతుల వద్దకు వెళ్లేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు.

దానికోసం దేశవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయాల పరిధిలో ఒకేసారి వందలాది చోట్ల వ్యవసాయ రుణాల పంపిణీ శిబిరాలను నిర్వహిస్తున్నామని ఈ క్యాంపులలో రైతుల దరఖాస్తులను, భూమి పత్రాలను అక్కడికక్కడే పరిశీలించి, అతి తక్కువ సమయంలో రుణాలను మంజూరు చేస్తారని తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా, నేరుగా బ్యాంక్ అధికారుల ద్వారానే పారదర్శకంగా సేవలు పొందేలా చేయడం దాని ప్రధాన ఉద్దేశం అన్నారు. కేవలం పంటల సాగుకే కాకుండా, వ్యవసాయ అనుబంధ రంగాలన్నింటికీ పెద్ద పీట వేస్తారని కిసాన్ క్రెడిట్ కార్డును ఉపయోగించి రైతులకు అత్యంత తక్కువ వడ్డీ రేట్లకే ప్రభుత్వ సబ్సిడీతో కలిపి పంట పెట్టుబడి రుణాలు అందించడం జరుగుతుందన్నారు.

వ్యవసాయ యాంత్రీకరణ అయిన ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, పవర్ టిల్లర్లు, డ్రోన్లు మరియు ఇతర ఆధునిక వ్యవసాయ పరికరాల కొనుగోలు రుణాలతో పాటుగా వ్యవసాయ అనుబంధ రంగాలైన డైరీ ఫార్మింగ్ (పశుపోషణ), కోళ్ల పెంపకం (పౌల్ట్రీ), మత్స్య పరిశ్రమ (ఫిషరీస్), గొర్రెలు/మేకల పెంపకానికి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. మహిళలకు గ్రామీణ మహిళా స్వయం సహాయ సంఘాలకు పెద్ద ఎత్తున బ్యాంక్ లింకేజ్ రుణాల పంపిణీ అందించడంతో పాటు కోల్డ్ స్టోరేజీలు, గోదాములు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు కేంద్ర ప్రభుత్వ ‘అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద రాయితీతో కూడిన రుణాలు అందజేస్తుందన్నారు.దీని వల్ల రైతులకు లభించే ప్రయోజనాలు పెట్టుబడి పెట్టి విత్తనాలు వేసే సమయానికే నేరుగా చేతికి డబ్బు అందడం వల్ల పంట సాగు సజావుగా సాగుతుందని ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దోపిడీ నుండి పేద రైతులకు విముక్తి లభిస్తుందన్నారు .పశుపోషణ, కోళ్ల పెంపకం వంటి వాటికి రుణాలు ఇవ్వడం ద్వారా రైతులకు కేవలం పంటలపైనే కాకుండా అదనపు జీవనోపాధి దొరుకుతుందన్నారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేపట్టిన నేషనల్ వైడ్ మెగా అగ్రికల్చర్ క్రెడిట్ రీచ్ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో సామాన్య రైతులకు బ్యాంకింగ్ సేవలు కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు మొబైల్ బ్యాంకింగ్, సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. మోసాల నుంచి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

హైదరాబాద్ రీజియన్ లో సుమారు 50 కోట్ల విలువైన వ్యవసాయ రుణ మంజూరు పత్రాలను రైతులకు అందజేసిందని ఇందులో ఇటిక్యాల శాఖ ఒక్కటే రెండు కోట్ల విలువైన వ్యవసాయ రుణాలను మంజూరు చేసిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల తహశీల్దార్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సలోమి, స్థానిక సర్పంచ్ జీవన్ రెడ్డి,బ్యాంకు సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# నందిని గ్రామంలో ఘనంగా ‘ప్రజా పాలన’ బస్సు యాత్ర




**కేటీదొడ్డి, జూన్ 06 (జనంసాక్షి):** కేటీదొడ్డి నాగర్‌కర్నూలు పార్లమెంట్ సభ్యులు డా.మల్లు రవి గారి ఆదేశాల మేరకు, కేటీదొడ్డి మండలం నందిని గ్రామంలో శనివారం “ప్రజా పాలన – ప్రగతి నివేదిక” బస్సు యాత్ర అత్యంత వైభవంగా నిర్వహించబడింది. తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య (TGSGDCFL) చైర్‌పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీమతి సరిత తిరుపతయ్య గారి ఆధ్వర్యంలో సాగిన ఈ యాత్రకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీమతి సరిత తిరుపతయ్య గారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేసేందుకే ఈ బస్సు యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు మరియు నిరుపేద కుటుంబాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడమే ఈ యాత్ర ఉద్దేశమని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, జోగులాంబ గద్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్. తిరుమలేష్, వివిధ మండలాల అధ్యక్షులు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, వివిధ శాఖల చైర్మన్లు, మహిళలు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కే.టి. దొడ్డిలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన

**కేటీదొడ్డి, జూన్ 06 (జనంసాక్షి):** గద్వాల నియోజకవర్గం, కే.టి. దొడ్డి మండల కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, మహిళా సమైక్య భవన నిర్మాణాలకు గురువారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.

యంగ్ ఇండియా స్కూలు 2 కోట్ల వ్యయంతో, 20 ఎకరాల్లో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా అన్ని సౌకర్యాలతో నిర్మాణం. ఇంగ్లీష్ మీడియంతో పాటు హాస్టల్, క్రీడా సౌకర్యాలు ఉంటాయి. కే.టి. దొడ్డి మండలం అక్షరాస్యతలో వెనుకబడి ఉండడంతో ఇక్కడ స్కూల్ కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎస్టీ గురుకులం కూడా మంజూరు అయింది. మండల స్థాయిలో మహిళా సంఘాల సమావేశాలు, కార్యకలాపాల కోసం ప్రత్యేక భవనం. మహిళల ఆర్థిక సాధికారత కోసం ఉచిత బస్సు, చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని చెప్పారు. వ్యవసాయం, తాగునీటి కోసం గుడ్డెందొడ్డి రిజర్వాయర్ సామర్థ్యం పెంచుతామని, మండల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



భూములు త్యాగం చేసిన రైతులను, సర్పంచ్ నారాయణ గారిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న వారు స్థానిక సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనారు.

# లోక్ అదాలత్ సత్వర న్యాయంతో వివాదాలకు శాశ్వత ముగింపు

- ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కళార్చన
- న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే లోక్‌అదాలత్
- కక్షలు కాదు కలిసికట్టుగా ముందుకు సాగే సామరస్యానికి లోక్ అదాలత్ వేదిక
- పోలీసు-న్యాయస్థానాల సమన్వయంతో ప్రతి కేసుకు సామరస్య పరిష్కారం
- ప్రజలకు తక్కువ ఖర్చుతో వేగవంతమైన న్యాయం అందించడమే లక్ష్యం
- జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా లోక్ అదాలత్ విజయవంతానికి ప్రత్యేక కార్యాచరణ



**వనపర్తి బ్యూరో, జూన్ 6 (జనంసాక్షి):** వివాదాలు కొనసాగాలంటే జీవితకాలం పడుతుంది కానీ పరస్పర అవగాహనతో రాజీకి సిద్ధమైతే క్షణాల్లో పరిష్కారం లభిస్తుంది. ప్రజలకు సత్వర, సులభ, న్యాయం అందించడమే జాతీయ మెగా లోక్ అదాలత్ లక్ష్యమని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కళార్చన అన్నారు.

ప్రజలకు సత్వర, సులభ, న్యాయం అందించడంలో జాతీయ మెగా లోక్ అదాలత్ కీలక పాత్ర పోషిస్తోందని ఆమె తెలిపారు. శనివారం వనపర్తి జిల్లా న్యాయస్థానంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీసు అధికారులు, కోర్టు సిబ్బందితో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కళార్చన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళార్చన మాట్లాడుతూ.. జూన్-20వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ మెగా లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. రాజీ పడదగిన కేసులను గుర్తించి కక్షిదారులకు లోక్ అదాలత్ ప్రయోజనాలను వివరించి, పరస్పర అవగాహనతో కేసుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ప్రజలకు న్యాయం త్వరగా అందాలంటే లోక్ అదాలత్‌లను విస్తృతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. కోర్టుల్లో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించడం ద్వారా కక్షిదారులకు మానసిక ప్రశాంతత లభించడంతో పాటు సమయం, ధనం, శ్రమ కూడా ఆదా అవుతాయని వివరించారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, రోడ్డు ప్రమాద పరిహార కేసులు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, టౌన్ న్యూసెన్స్ తదితర కేసులను రాజీ మార్గంలో పరిష్కరించడం ద్వారా ప్రజల్లో న్యాయవ్యవస్థపై విశ్వాసం మరింత బలోపేతం అవుతుందని ఆమె అన్నారు.

పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రతి కక్షిదారునికి లోక్‌అదాలత్ ద్వారా లభించే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. రాజీ ద్వారా పరిష్కారం సాధ్యమయ్యే ప్రతి కేసును జాతీయ మెగా లోక్ అదాలత్‌కు తరలించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.

లోక్ అదాలత్‌లు కేవలం కేసుల పరిష్కార వేదికలు మాత్రమే కాకుండా, సమాజంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొల్పే ప్రజా న్యాయ వేదికలని ఆమె పేర్కొన్నారు. కోర్టుల చుట్టూ తిరుగుతూ న్యాయం కోసం ఎదురుచూసే సామాన్య ప్రజలకు ఇది ఒక గొప్ప అవకాశమని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

రాజీ అనేది ఓటమి కాదు పరస్పర గౌరవం, అవగాహనతో సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనే గొప్ప విజయమని కళార్చన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తులు కవిత, కార్తీక్ రెడ్డి, శ్రీలత, అశ్విని,, వనపర్తి డీఎస్పీ గిరిబాబు, వనపర్తి సీఐ సుగంధరత్నం, ఆత్మకూరు సీఐ, శివకుమార్, జిల్లాలోని ఎస్సైలు, కోర్టు కానిస్టేబుళ్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలతో అరగోష పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం!



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 6 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లతో ప్రజలను మోసం చేసిందని,రెండున్నర ఏళ్లైనా 6 గ్యారంటీలను అమలు చేయలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని, కల్యాణ లక్ష్మి లక్ష రూపాయలు తులం బంగారు ఏమైందని, ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీలు అమలు చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ఆధ్వర్యంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అడ్డగోలు అబద్ధపు మోసపూరిత హామీలు ఇచ్చిందని, ముఖ్యంగా ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను నమ్మించి నిట్ట నిలువునా మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలతో ప్రజలను అరగోష పెడుతుందని అన్నారు. కల్యాణ లక్ష్మి లక్ష రూపాయల తులం బంగారం అని చెప్పి మోసం చేశారని ,ఆరు ఏళ్లయిన గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం పింఛన్ ఇవ్వక ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. 4000 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీకి చేతులు రావడం లేదని,ఆరూ గ్యారెంటీలు సక్రమంగా అమలు చేయాలని,లేని పక్షంలో ఆరు గ్యారంటీలు అమలు అయ్యేంతవరకు ప్రజలకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్కోటే, జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ రెడ్డి,కౌన్సిలర్ చంద్రశేఖర్ ,మాజీ కౌన్సిలర్ శ్రీమన్నారాయణ ,మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, బిజెపి సీనియర్ నాయకులు రజక నరసింహా, మోహన్ రెడ్డి, సద్దల కృష్ణ ఉన్నారు.

# పర్యావరణాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలి

- బిజెపి రాష్ట్ర యువమోర్చా ఉపాధ్యక్షులు సిరిసాల సాయినాథ్



**ఖిల్లా ఘనపురం, జూన్6 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని స్థానిక గంగపుత్ర కాలనీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా స్థానిక మండల నాయకులతో కలిసి మొక్కలను నాటే కార్యక్రమంలో లో ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలను నాటిన బిజెపి పార్టీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సిరి సాల సాయినాథ్ అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలి అని వాడ వాడ నా మొక్కలు నాటాలని అంటూ పర్యావరణాన్ని భంగం కలిగించే విషయాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని అన్నారు, గ్రామ ఇతర విషయాలపై ఆయా కాలనీల వాసులను అలిగి తెలుసుకున్నారు రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ రాష్ట్రంలో అధికారం లోకి రావడం పక్కా అని రాష్ట్రం బాగుండాలంటే బిజెపి సర్కారు ఉండాలని ప్రతి బిజెపి కార్యకర్త పార్టీ కి అంకితభావంతో పని చేయాలని దేశంలో బిజెపి పార్టీ ఉన్న రాష్ట్ర లలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి పథకాలను పనులను ప్రజలకు వివరించాలని సూచించారు. ఆయన వెంట బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బుచ్చిబాబు గౌడ్ ఓబీసీ మోర్చా మండల అధ్య క్షులు రామచందర్, శ్రీనివాసులు, అనిల్, గోపాల్ పాల్గొన్నారు.

# రూ.20 వేలకోట్ల బిల్లులు బాకీ.. కాంట్రాక్టర్ల కన్నీటి గాథ!

- జూన్ 18న 'చలో హైదరాబాద్' మహాసభ
- రవీందర్ రెడ్డి, డి.వి.ఎన్. రెడ్డి పిలుపు
- లాభాలు వద్దు.. మా సొంత పెట్టుబడి మాకివ్వండి
- బిల్డర్స్ అసోసియేషన్ డిమాండ్



**మహబూబ్ నగర్ అర్బన్ జూన్ 06(జనంసాక్షి):** రాష్ట్రంలో కాంట్రాక్టర్ల ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, చేసిన పనులకు సంబంధించి ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ. 20 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (BAI) ప్రతినిధులు డిమాండ్ చేశారు. జూన్ 18న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన "మా బిల్లులు - రాష్ట్ర అభివృద్ధి" (చలో హైదరాబాద్) మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ మహబూబ్‌నగర్‌లో గురువారం సన్నాహక సమావేశం, అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి. రవీందర్ రెడ్డి, డి.వి.ఎన్. రెడ్డి, ఎస్.ఎన్. రెడ్డి, సి.హెచ్. పవన్, జి. సంతోష్ రెడ్డి, ఆదిత్య తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కనబెట్టిన తప్పుడు 'పేమెంట్ విధానాన్నే' ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బ్లైండ్‌గా కొనసాగిస్తూ కాంట్రాక్టర్ల గొంతు కోస్తోందని మండిపడ్డారు.

# మదాసి కురువలను ఎస్సి జాబితాలో చేర్చాలని ఇంచార్జ్ ఎమ్ఆర్ఓకు వినతి పత్రం అందజేత



**నర్వ జూన్6 (జనంసాక్షి):** నర్వ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో మదాసి, మాదరి, కురువలను ఎస్సి జాబితాలో చేర్చాలని ఇంచార్జ్ తహసీల్దార్ ఎమ్,కలప్పకు మండల వివిధ గ్రామలా మదాసి కురువలు వినతి పత్రం అందజేశారు.తెలంగాణ రాష్ట్రంలో పలు జిల్లాలో మదాసి, మాదరి కురువలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్నారు,ఐనా ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎక్కడ ఇవ్వడం లేదు,పలు మార్లు ప్రభుత్వ కార్యాలల్లో వినతి పత్రం ఇచ్చిన ప్రయోజనం లేకపోయిందని ఈసారైనా అధికారులు స్పందించి మమ్మల్ని ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరారు, ఈకార్యక్రమంలో మదాసి సత్యం,దొడ్డి లక్ష్మన్న దయ్యాల శ్రీనివాస్, దుప్పలి బాలరాజ్ సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన మహిళకు మానవత్వం చాటుకున్న జర్నలిస్ట్



**మల్దకల్ జూన్ 6(జనంసాక్షి):** మండల పరిధిలోని అమరవాయి గ్రామానికి చెందిన లక్ష్మన్న,లక్ష్మీ దంపతులు ఇద్దరు కలిసి గట్టు మండలం బలిగెర గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లి తిరుగు ప్రయాణంలో శనివారం ఉదయం 8:00 గంటల సమయంలో బైక్ పై ప్రయాణం చేస్తూ పెంచికల పాడు,మద్దెలబండ గ్రామ శివారులో బైక్ చక్రంలో లక్ష్మి వయసు 50 సంవత్సరాలు.ఈమె చీరకొంగు చుట్టుకోవడం వల్ల తీవ్ర ప్రమాదానికి గురైయింది.తీవ్ర రక్తస్రావంలో రోదిస్తున్న మహిళ పరిస్థితిని చూసిన అదే రోడ్డు మార్గాన గట్టు మండలంకు వెళ్తున్న జర్నలిస్ట్, ఎస్. తిరుమలేష్, గమనించి108 అంబులెన్సుకు సమాచారం ఇచ్చి గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా అస్పత్రికి తరలించేందుకు దగ్గరుండి సహకరించిమానవత్వం చాటుకున్నారు.

# వెండి తమలపాకుల మాలను సమర్పించిన సిరిసాల రవీందర్ విజయలక్ష్మి దంపతులు



**ఖిల్లా ఘనపురం, జూన్ 6 (జనంసాక్షి):** మండల కేంద్రంలోనీ స్థానిక కుమ్మరి వీధి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి వెండి తమలపాకుల మాలను సమర్పించి తమ భక్తిని చాటుకున్న సిరి సాల రవీందర్ విజయలక్ష్మి దంపతులు ఈ సందర్భంగా రవీందర్ విజయలక్ష్మి దంపతులు మాట్లాడుతూ ఈ దేవాలయానికి మాకు ఎంతో అనుబంధం పెనవేసుకుంది అని ఎప్పుడూ ఆపద ఆందోళనలో ఉన్న ఎక్కడ ఉన్న మన కుమ్మరి వీధి శ్రీ ఆంజనేయ స్వామి తలుచుకుంటే ఇట్టే సమస్యలు మాయం అవుతాయని భగవంతునికి మించినా నామ స్మరణ ఇంకోటి లేదని మన దేవాలయాలను మనమే అభివృద్ధి చేసుకోవాలని అన్నారు ప్రతి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అయయ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు భవిష్యత్తులో ఈ దేవాలయానికి ఎలాంటి అవసరమున్న ముందు ఉంటామని ఈ సందర్భంగా సిరిసాల రవీందర్ తెలిపారు . ఈ కార్యక్రమంలో లో కేశవులు, మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, రస్కే చెన్నయ్య, బుచ్చిబాబు గౌడ్,పవన్,అరవింద్,తిరుపతయ్యా,ఆదికేశవ రెడ్డి,శేఖర్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడుకుండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పిన స్పీకర్

**- మర్పల్లి ఘటనలో గాయపడిన వారిని పరామర్శించిన స్పీకర్ - శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**
**- సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**సంగారెడ్డి టౌన్ జూన్ 06 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో హోటల్ భవనం పైకప్పు కూలిన ఘటనలో గాయపడి సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం పరామర్శించారు. ఈ ప్రమాదంలో గాయపడిన నలుగురు బాధితులను చికిత్స నిమిత్తం సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు. సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చందన (12), తండ్రి చాద్రు, రమేష్ (25), తండ్రి నరసింహులులను స్పీకర్ పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్, డిఎం అండ్ హెచ్ఓ లలితా దేవిలను స్పీకర్ ఆదేశించారు. అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించి, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం గోకుల్ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న ఎం. డి. నజీర్ (17) మరియు బాలాజీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న



ఎం.శివకుమార్ (25) లను స్పీకర్ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకొని, మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి యాజమాన్యాలను, డి ఎం అండ్ హెచ్ ఓ ను కోరారు. ఈ సందర్భంగా బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన స్పీకర్,వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసానిచ్చారు.

# పరిసరాల పరిశుభ్రతను పాటించాలి : జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక

**నారాయణపేట జిల్లా బ్యూరో జూన్ 6 (జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలనీ, వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక సూచించారు. మొక్కలు నాటడం, ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వాతావరణ సమతుల్యత ను కాపాడాలని కలెక్టర్ తెలిపారు.శనివారం మరికల్ మండలంలోని పెద్ద చింతకుంట గ్రామ సచివాలయం ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు రోడ్డు భద్రత, వర్షాకాలం నేపథ్యంలో ఇంకుడు గుంతల ఏర్పాటు, పరిసరాల పరిశుభ్రత, సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్, వన మహోత్సవం, జలసంరక్షణ,పాఠశాలల్లో సౌకర్యాలు సహా తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ లో భాగంగా ఇంతవరకు తడి,పొడి చెత్త నిర్వహణ మాత్రమే చేశారని,ఇప్పుడు సుప్రీం కోర్టు గైడ్ లెన్స్ ప్రకారం తడి, పొడి చెత్తతో పాటు శానిటరీ, మెడికల్ వేస్ట్ చెత్తతో నాలుగు రకాలుగా సేకరించాల్సి ఉంటుందని తెలిపారు.చెత్త సేకరణ విషయంలో గ్రామ సర్పంచి, కార్యదర్శి ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఇండ్లలో పోగయ్యే చెత్తను నాలుగు రకాలుగా నిల్వ చేసేలా గ్రామస్థులకు తెలియజేయాలని చెప్పారు.అలాగే ఉపాధి హామీ పథకంలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రతీ రోజు మురుగు కాల్వలను శుభ్రం చేయించాలని కలెక్టర్ తెలిపారు. వీటితో పాటు గ్రామస్థులకు ఎస్.ఐ.ఆర్ పట్ల సంపూర్ణ



అవగాహన అవసరమని అభిప్రాయపడ్డారు. బీఎల్‌వోలు కొత్త ఓటర్లను నమోదు చేస్తారని, గతంలో గ్రామాల్లో నివాసం ఉండి, ఇప్పుడు వేరే ఊర్లకు వెళ్లిన వారు, చనిపోయిన ఓటర్ల ను తొలగించడం జరుగుతుందన్నారు.ఈ ప్రక్రియ ఈ నెల 25 నుంచి మొదవుతుందని చెప్పారు.ఇండ్ల వద్దకు బి ఎల్ వో లు వచ్చి రెండు ఫారాలు ఇస్తారని, వాటిలో మన పూర్తి వివరాలను రాసి, సరైన ధృవ పత్రాలను జత చేసి బీ ఎల్ వోలకు తిరిగి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఆ తర్వాత ఈఆర్‌వో స్థాయిలో కొత్త ఓటరు జాబితాలను ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయ వద్ద ప్రచురిస్తారని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారులకు తెలియ చేయాలని కలెక్టర్ సూచించారు. 2002 లో ఉన్న మన ఓటరు సంఖ్య ను అనుసంధానం చేయాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం పెద్ద చింతకుంట గ్రామంలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ 80 శాతం పూర్తి అయిందని, పెండింగ్ లో ఉన్న మిగతా 20 శాతం కూడా వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను కూడా పూర్తిచేయాలన్నారు. వర్షాకాలం రాబోతోందని, అప్రమత్తంగా ఉండాలని, రోజు మురుగు కాల్వల ను శుభ్రం చేయించాలని, డెంగీ, మలేరియా ప్రబల కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆమె అధికారులకు సూచించారు.మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి తిరుపతమ్మ, జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, డిఆర్డిఓ వెంకట్ రాములు, డిపివో సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ రామ్ కోటి, ఎంపీడీవో పృథ్వీరాజ్, ఎంపీఓ పావని, గ్రామ కార్యదర్శి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడొద్దు.. పూర్తి ధాన్యాన్ని సేకరిస్తాం

**పౌరసరఫరాల డైరెక్టర్ : శ్యామ్ ప్రసాద్ లాల్ (ఐఏఎస్)**



**హత్నూర, జూన్ 6 (జనంసాక్షి):** రైతులు అధైర్య పడవద్దని, కల్లాల్లో మిగిలిపోయిన పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని పౌరసరఫరాల డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ఐఏఎస్ అన్నారు. మండలంలోని బోర్పట్ల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం వారు ఆకస్మికంగా సందర్శించారు.వర్షం ముప్పు పొంచి ఉన్న దృష్ట్యా రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం అక్కడే సమీపంలో ఉన్న సీతారామాంజనేయ రైస్ మిల్లును సందర్శించారు. అన్లోడైన ధాన్యం నిల్వలు, రికార్డులను పరిశీలించారు. లారీల్లో వచ్చిన వరి ధాన్యాన్ని వెను వెంటనే అన్లోడ్ చేయాలని ఆదేశించారు.వారి వెంట పౌరసరఫరాల జిల్లా అధికారి బాలసరోజ,మేనేజర్ జయశ్రీ లాల్, హత్నూర ఉప తహశీల్దార్ కరుణాకర్,పిఏసిఎస్ చైర్మన్ దుర్గా రెడ్డి ఉన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్‌పై చర్యలు తీసుకోవాలి

**- ఆత్మహత్యయత్నానికి పాల్పడిన రైతు**
**- ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు యంత్రాంగం**
**- న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో దిగివచ్చిన రైతు**



**చేర్యాల/మద్దూరు, జూన్06 (జనంసాక్షి):** తన ప్రమేయం లేకుండా వారసత్వంగా వస్తున్న పట్టా భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నారని మనోవేదనకు గురై ఓ రైతు ఉరేసుకుని ఆత్మహత్య యత్నం చేసుకున్న సంఘటన ఉమ్మడి మద్దూరు మండలంలోని జాలపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వలబోజు నరసింహాచారి తన తండ్రి వారసత్వంగా వస్తున్న పట్టా భూమిని తన ప్రమేయం అక్రమ ధ్రువపత్రాలతో ఇటీవల అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని తనకు అన్యాయం చేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇట్టి రిజిస్ట్రేషన్ పై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి క్రయవిక్రయాలు చేసిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత రైతు ఆక్రోశం వ్యక్తం చేశాడు. ఈ ఘటనపై సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు చేపట్టి న్యాయం చేయాలని బాధిత రైతు వేడుకోగా ఘటన స్థలంలో ఉన్న పోలీస్ యంత్రాంగం సమగ్ర విచారణ చేపట్టి న్యాయం చేసే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. హామీ ఇవ్వడంతో బాధిత రైతు దిగివచ్చాడు.

# డీలర్లకతో ప్రత్యేక సమావేశం


**- అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామన్న వ్యవసాయ శాఖ అధికారి నాగం కృష్ణ**
**- రైతులకు ఎమ్మార్పీకే ఎరువులు విక్రయించాలని స్పష్టమైన ఆదేశాలు**



**పెద్ద శంకరంపేట, జూన్ 6 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేటలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శనివారం ఎరువుల డీలర్లకు పేట వ్యవసాయ అధికారి నాగం కృష్ణ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో మండలంలోని రైతులకు ఎరువులను నిర్మిత ధరలకే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎరువులను ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు విక్రయించినట్లయితే గుర్తించిన డీలర్లపై చర్యలు తీసుకోవడంతోపాటు వారి లైసెన్స్ రద్దు చేసే చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఈవోలు వినీత్, అఖిల్, మండలంలోని ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి

**- అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి కాలనీలలో క్షేత్రస్థాయి పర్యటన**
**- బీరంగూడ అయ్యప్ప దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ..**
**- పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



**అమీన్పూర్, జూన్ 6 (జనంసాక్షి):** బీరంగూడ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం బీరంగూడ డివిజన్ పరిధిలోని గ్రీన్ మెడోస్ కాలనీ, వందనపురి కాలనీ, జయలక్ష్మి నగర్, రాఘవేంద్ర కాలనీ, మారుతీ నగర్ కాలనీ, సృజన లక్ష్మీ నగర్ కాలనీలలో బల్దియా అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కాలనీలో ప్రధానంగా మౌలిక వసతులపై ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. ఇటీవల అమీన్పూర్ మున్సిపాలిటీ.. సైబరాబాద్ కార్పొరేషన్‌లో విలీనం కావడం మూలంగా నిధుల సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఇదే అంశంపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ను కలిసి మున్సిపాలిటీకి చెందిన మిగులు నిధులను వెంటనే మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. నూతన అభివృద్ధి పనుల కోసం వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. గ్రీన్ మెడోస్ కాలనీలో ఓపెన్ జిమ్, నూతన డివైడర్, సెంట్రల్ లైటింగ్, సీసీ రోడ్డు పునరుద్ధరణ పనులకు అధికారులు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రాఘవేంద్ర కాలనీలో ఉన్న పోచమ్మ కుంట అభివృద్ధి కోసం అతి త్వరలో నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి చెరువు హద్దు బందులు నిర్ణయించి అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. జయలక్ష్మి నగర్ కాలనీ ఫేజ్II కాలనీలో సొసైటీ కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, డిఈ వెంకటరమణ, విద్యుత్ శాఖ ఏడి సంజయ్, జలమండలి డిజిఎం శివ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆయా కాలనీల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# వార్డు సభలు నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్

**- బృంగిరత్నమాల ఆనంద్ కుమార్**



**కల్వకుర్తిరూరల్, జూన్6, (జనంసాక్షి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీలోని పలు వార్డులలో కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,7,8,9,10,11,12 వార్డులలో పర్యటించారు.వార్డు ప్రజలువారిసమస్యలనువిన్నవించారు.అలాగే 16వ వార్డులో రెండు లక్షల రూపాయలతోఅండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,కమిషనర్ మహమ్మద్ షేక్, కౌన్సిలర్లు ఎజాస్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.